# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఆర్థిక అక్షరాస్యత సంస్థ కౌన్సిలర్ సంతోశ్ ... అడేగామ (కే) మహిళలకు అవగాహన

**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, తెలియని నంబర్ల నుంచి వచ్చే వాట్సాప్, వీడియో కాల్స్ ను ఎట్టి పరిస్థితుల్లో లిఫ్ట్ చేయొద్దని ఆర్థిక అక్షరాస్యత సంస్థ కౌన్సిలర్ సంతోష్ పేర్కొన్నారు. మండలంలోని అడేగామ(కే) గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రంలో మహిళలు, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరస్తులు ఓటీపీలు, మొబైల్ లింక్ వాట్సాప్ గ్రూపులలో పంపిస్తున్నారని అటువంటి లింకులు ఓపెన్ చేయకూడాదన్నారు. ఫోన్ చేసి ఓటీపీ నంబర్ చెప్పాలనీ అడిగితే అసలు చెప్పవద్దని పేర్కొన్నారు. బ్యాంకులకు సంబంధించిన ఎటువంటి వివరాల కొరకైనా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత ఎల్లవేళలా పనిచేస్తుందని, ఎటువంటి సమాచారం కావాలన్నా ఆఫీసులో సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆర్బీఐ నూతన క్యాలెండర్లను




ఆవి ష్కరించి, గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ టీచర్ స్వప్న, డ్వాక్రా సంఘాల మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ కోసం కధం తొక్కిన బీడీ కార్మికులు

## పిఎఫ్ ఉన్న ప్రతి కార్మికురాలికి పెన్షన్ ఇవ్వాలి.. బీడీ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్

**వాస్తవ నేస్తం,బోథ్:** 2014 తర్వాత పిఎఫ్ కలిగి ఉన్న బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని మంగళవారం బోథ్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ సుభాష్ గోవర్ధన్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా బీడీ కార్మిక సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ మాట్లాడుతూ.. 2014 ఫిబ్రవరి తర్వాత వచ్చిన పిఎఫ్ కార్మికులకు ఆసరా పెన్షన్ ఇవ్వడం లేదని, గత పది సంవత్సరాల నుండి పిఎఫ్ కలిగిన నూతన బీడీ కార్మికులకు దరఖాస్తు చేసుకున్న ఇప్పటివరకు వారికి ఎలాంటి పెన్షన్ అందడం లేదని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హులైన బీడీ కార్మికులకు గుర్తించి వారికి తక్షణమే పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు అందిస్తున్న పెన్షన్ రూ.2016 ను రూ.4016 లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి, భోజన్న, నరేష్, కార్తీక్, నితీష్ మున్సిఫ్, ఆయా గ్రామాల నుండి వచ్చిన బీడీ కార్మికులు పాల్గొన్నారు



## డీఈవోకి కేజీబీవీ ఉద్యోగుల ఫిర్యాదు



**వాస్తవ నేస్తం,నాగర్ కర్నూల్:** జిల్లాలోని కేజీబీవీ ఉద్యోగులపై డీఈవో కార్యాలయ అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని మంగళవారం ఆయా మండలాల కేజీబీవీ ఉద్యోగులు డీఈవో రమేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. కొంత కాలంగా డీఈవో కార్యాలయ అధికారులు తమని వేధిస్తున్నారని డీఈవో రమేష్ కుమార్ తో మోరపెట్టుకున్నారు. ప్రతీ చిన్న విషయానికి తప్పులు వెతుకుతూ మిమ్మల్ని సస్పెండ్ చేయిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని కేజీబీవీ ఉద్యోగులు వాపోయారు. తాము వాడుకోవాల్సిన సెలవుల విషయంలోనూ అధికారులు అడ్డుకుంటున్నారని డీఈవో తో తమ బాధను వెల్లడించారు. ఈ సందర్భంగా గత 28 రోజులుగా సమగ్ర శిక్షా అభియాన్, కేజీబీవీ ఉద్యోగుల సమ్మెను విరమించిన ఉద్యోగులు మంగళవారం డీఈవో కార్యాలయానికి వచ్చి సమ్మె విరమణ పత్రాన్ని అందజేశారు. కేజీబీవీ ఉద్యోగుల వెంట జిల్లా జేఏసీ నాయకులు మురళీ, విష్ణు, ఉమాదేవి ఉన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద విగ్రహ ప్రతష్ఠాపన మహెూత్సవం



**వాస్తవ నేస్తం,కోటగిరి:** మండల కేంద్రంలోని రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీ వివేకనంద హై స్కూల్ లో స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టపన మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హైదరాబాద్, రామకృష్ణ మఠం అధ్యక్షులు శ్రీ స్వామి బోధమయానందజి, విగ్రహ దాత జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, విగ్రహ ఆవిష్కరణ చేశారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. యువతకు స్ఫూర్తదాయకులు, మార్గదర్శకులు స్వామి వివేకానంద అని కొనియాడారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వివేకానందునిలాగ విద్యార్థులకు మంచి నడవడిక నేర్పించాలని సూచించారు. ఆయన చెప్పిన విషయాలన్నీ ఆచరించుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో అఖిల భారత కల విభాగం కన్వీనర్ అప్పల ప్రసాద్, పీవీ సుబ్బారావు, ఖర్గే శ్రీనివాస్, వివేకానంద స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, గోగినేని, రజిని శ్రీనివాస్, ఇందురు స్కూల్ కరస్పాండెంట్, కోడలి కిషోర్, పోల విఠల్ రావు, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.


## ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ ధర్నా




**వాస్తవ నేస్తం,కోటగిరి:** ఎన్నికలలో ఇచ్చిన హామీలను అములు చేయాలనీ ఉమ్మడి కోటగిరి పోతంగల్ మండలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. బాన్సువాడ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జుబేర్ మాట్లాడుతూ..రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాపీ,కౌలు రైతులకు 12000 రూపాయలు,18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు నెలకు2500, ఆడపడుచులకి లక్ష%డ%తులం బంగారం,వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోచి గణేష్, సూధం నవీన్, శివసూరి, రమేష్ యాదవ్, నక్కేవారి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన పోతంగల్ అయ్యప్ప స్వాములు

**వాస్తవ నేస్తం,పోతంగల్ :** మూలే గజనంద్ పటేల్, సీతలె రమేష్ ,అయ్యప్ప సేవా సమితి పోతంగల్ తరపున వృదులకు, సన్యాషులకు మంగళవారం అరుణాచలంలో సుమారుగా 100 మందికి స్వయంగా వండి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సీతాలే రమేష్ మాట్లాడు.. మాల విరమణ నిమిత్తం బయలు దేరిన క్రమంలో అరుచలంలోని సన్యాసులకి వృదులకి అన్నదానం చేయడం పూర్వజనం సుకృతమని ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయానికి పోతంగల్ స్వాములు ఎల్లపుడు ముందు ఉంటామని సేవయే మనది ప్రతిఫలం ఆ భగవంతునిదని అయన అన్నారు.



## నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయండి



**వాస్తవ నేస్తం,బోథ్:** మండలంలోని పార్డి-కే గ్రామపంచాయతీలోని గోల్లాపూర్, మామిడిగుడా, గొల్లాపూర్ తాండ గ్రామాలని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని మంగళవారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ బొడ్డు గంగయ్య తో గ్రామ ప్రజలు కలిసి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సౌలభ్యం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 200 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయబోతుందని, బోథ్ మండలంలోని మామిడిగూడా, గొల్లాపూర్, గొల్లపూర్ తాండాలను కలిపి ఒక గ్రామపంచాయతీగా, పరుపులపల్లె, టివిటిపల్లె గ్రామాలను ఒక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని మండల అభివృద్ధి అధికారిని కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మేస్త్రం లాలూ రామ్, తొడసం ముత్యం, మేస్రం దత్తు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల ప్రజల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం: ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**వాస్తవ నేస్తం,బోథ్:** ప్రజల సమస్యలు పరిష్కరించడం తమ ధ్యేయమని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని నాగపూర్ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మణానికి, కమ్యూనిటీ షెడ్డు నిర్మాణానికి గ్రామస్తులతో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో గల జగదాంబ దేవి, సేవాలాల్ మహరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హనుమాన్ మందిరంలో పూజలు చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఇదే సందర్భంగా గ్రామస్తులతో ముచ్చటిస్తూ పర్యటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలు ఏవి ఉన్న ధైర్యంగా ముందుకు వచ్చి నమ్మకంతో అడగండి కచ్చితంగా గ్రామాన్ని అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామని గ్రామస్తులకు భరోసని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వప్న జిన్నింగ్ మిల్లు లో కార్మికుడు మృతి

**వాస్తవ నేస్తం,బోథ్:** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లోని స్వప్న జీన్నింగ్ మిల్లులో పనిచేస్తున్న ఓ కార్మికుడు మంగళవారం ప్రమాదవ వశాత్తు మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఉన్నాయి.. మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన ఆరే శంకరాం గైక్వాడ్ (55) అనే కార్మికుడు బతుకు దెరువు కోసం ఆదిలాబాద్ కు వచ్చాడు. జిల్లా కేంద్రంలోని ఓ జిన్నింగ్ మిల్లులో కొన్నేళ్లుగా కార్మికుడిగా పని చేశాడు. అక్కడ పని మానుకొని రెండు నెలల క్రితమే బోథ్ లోని స్వప్న జిన్నింగ్ మిల్లులో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటు న్నాడు. నిత్యం మాదిరిగానే పత్తి ఘటన్లు ఫిట్టింగ్ లోడింగ్ చేస్తున్న నేపథ్యంలో అత్యధిక బరువు ఉన్న పత్తి ఘటన్ తల పై పడడంతో ఒక్కసారిగా అతను నేలకూలిపోయాడు. చుట్టూ ఉన్న కార్మికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యాధికారి చైతన్య తెలిపారు. ఇంటి పెద్ద దిక్కు మరణించడంతో విషాదం నెలకొంది. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇంటి యజమాని మరణంతో తాము దిక్కు లేనివారిగా మిగిలామని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఆవరణలో బోరున విలపించడంతో అందర్నీ కలచి వేసింది. నిరుపేద బాధిత కుటుంబానికి స్వప్న జిన్నింగ్ మిల్లు యాజమాన్యం న్యాయం చేయాలని తోటి కార్మికులు కోరుతున్నారు.



## ఇచ్చోడ మండల సేవా ఫౌండేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక




**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** స్వచ్ఛంద సంస్థ సేవ ఫౌండేషన్ ఇచ్చోడ మండల నూతన కార్యవర్గమును మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, జిల్లా అధ్యక్షులు ఖాజా సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు. అధ్యక్షులు ఎక్బాల్ పటేల్, ప్రధాన కార్యదర్శి సద్దాం హుస్సేన్, ఉపాధ్యక్షులు అబ్బు తలహ, సంయుక్త కార్యదర్శి షేక్ సాజీద్, కోశాధికారి అర్షద్ అలీ, ప్రచార కార్యదర్శి షేక్ బషీర్, సలహాదారుడు అబ్దుల్ మతీన్, ఎగ్జిక్యూ టివ్ మెంబర్ అబ్దుల్ జాఫర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, జిల్లా అధ్యక్షులు కాజా సిరాజుద్దీన్ మాట్లాడారు. మానవ సేవయే మాధవ సేవ అనే నినాదంతో ప్రజలకు అందు బాటులో ఉంటూ సేవలను అందించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలకు వివరిస్తూ, వాటిని అర్హులకు అందేలా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. సేవ ఫౌండేషన్ నూతన కార్యవర్గం సభ్యులను శాలువలతో సత్కరించారు.

